సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

సోమవారం, జూలై 08, 2024

డిజిటల్





# అమ్మవారికి తొలిబోనం

తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల చాటే ఆషాడ మాసం బోనాల జాతర ప్రారంభమైంది. శ్రీ జగదాంబిక మహంకాళీ గోల్కొండ బోనాల ఉత్సవాల నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున స్పీకర్ గడ్డం ప్రసాద్ , మంత్రులు కొండ సురేఖ , పొన్నం ప్రభాకర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి , ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ , కలెక్టర్ అనుదీప్ బోనాలను అధికారికంగా ప్రారంభించారు. ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను మంత్రులు అందించారు. లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి పట్టు వస్త్రాలు , తొట్టెలు ఊరేగింపు గోల్గొండ కోట వరకూ సాగింది. చారిత్రక గోల్కొండ కోటలో కొలువైన జగదాంబిక మహంకాళి ఎల్లమ్మకు తొలి బోనం సమర్పించడంతో ఉత్సవాలు మొదలయ్యాయి. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు లంగర్ హౌస్ నుంచి ఊరేగింపుగా వెళ్ళి, చోటా బజార్ లోని పూజారి ఇంట్లో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం బంజారా దర్వాజ వైపు నుంచి నజర్ బోనంతో అమ్మవారి ఊరేగింపు గోల్కొండ కోటకు చేరుకుంది. ఆలయంలో అమ్మవారి ఘటాలను ఉంచిన అనంతరం భక్తులు బోనాలను ఎక్కించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి ఆదివారం నుంచి ఆషాడమాసం మొత్తం గురు, ఆదివారాల్లో బోనాలను నిర్వహించనున్నారు. అమ్మవారికి మొత్తం 9 వారాలు తొమ్మిది రకాలుగా ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తొలి బోనం సమర్పించిన గోల్కొండ కోటలో శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, ఘటాల , ఫలహార బండ్ల ఊరేగింపులతో జాత శోభ సంతరించుకుంది. పెద్ద ఎత్తున భక్తులు గోల్కొండ కోటకు తరలివచ్చి అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లు, తీన్మార్ దరువులతో గోల్కొండ ప్రాంతమంతా మారుమ్రోగిపోయింది. బోనాలు జరిగే అన్ని రోజులు భక్తులకు గోల్కొండ కోటలోకి ఉచిత ప్రవేశ సౌకర్యాలన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జీహెచ్ఎంసీ, పోలీసు, ఆరోగ్య, ట్రాఫిక్, ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. వేడుకలు వీక్షించేందుకు వచ్చే భక్తులకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా జలమండలి భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. అలాగే ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేకంగా హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైయ్యే అంబులెన్స్‌ను సిద్ధం చేశారు. అగ్ని మాపక సిబ్బంది కూడా అన్ని ఏర్పాట్లు చేశారు.



- హైదరాబాద్ లో ప్రారంభమైన ఆషాడ బోనాల సందడి
- గోల్కొండ జగదాంబికా అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు
- సమర్పించిన స్పీకర్ ప్రసాద్, మంత్రులు కొండా, పొన్నం
- లంగర్ హౌస్ నుంచి గోల్కొండ కోట వరకు తొట్టెల ఊరేగింపు



సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్:99854 44342



## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** మండల కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన బోలబత్తిని రాజేశం వారం క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం తంగళ్ళపల్లి గ్రామ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామ మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి అర క్వింటాలు బియ్యం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు నెరల్లా నరసింగంగౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపెల్లి ఆనందం, పొన్నాల పరుశురాం, యూత్ అధ్యక్షుడు చుక్కశేఖర్, సుద్దాల కరుణాకర్, బండి పరుశురాం, పయ్యావుల శ్రీను, ఉమాశంకర్, మామిడాల విజయ్, తౌటి శివ తదితరులున్నారు.

## క్షయవ్యాధి నివారణ సర్వే



**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండలం లోని క్షయవాది నిర్మూలనే లక్ష్యంగా 18 ఏ ళ్లు నిండి అర్హులైన వారి వివరాలు సేకరించి వా యోజనుల బీసీజీ టీకా సర్వేను నిర్వహిస్తున్నట్లు మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాలలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వే సందర్భంగా గ్రామాలలోని కుటుంబ యజమాని సభ్యులతోపాటు 18 సంవత్సరాలు పైబడిన వారందరూ వారు అడిగిన వివరాలను తెలియజేస్తూ సహకరించాలని ఆయన కోరారు.



## పెద్దమ్మ తల్లి బోనాలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ అయిలాపూర్ రోడ్ లో గల పెద్దమ్మతల్లి దేవాలయంలో బోనాల పండుగ అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బోనం ఎత్తుకొని అందర్నీ ఆకర్షించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దయవల్ల ఈ ప్రాంత ప్రజలందరూ పంటలు సమృద్ధిగా పండి సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

# కేసీఆర్ పగటి కలలు మానాలి

- కాళేశ్వరం, విద్యుత్ ఒప్పందాలు, గొర్ల కొనుగోలు అన్నింటా అవినీతి..
- ఓట్లడిగే నైతికత లేదు
- బీఆర్ఎస్ కు డిపాజిట్లు గల్లంతు
- ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ

## అవినీతికి కేరాఫ్ అడ్రస్ కల్వకుంట్ల కుటుంబం



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** కేసీఆర్ పగటి కలలు మానాలని ప్రముఖ సామాజిక, ఆర్థికవేత్త ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ హితవు పలికారు. పదేళ్ల కుటుంబ పాలన సాగించి.. ప్రజాగ్రహానికి గురయ్యారన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం ప్రాంగణంలో ఆయన మాట్లాడారు.

**అవినీతికి కేరాఫ్ అడ్రస్..**

రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా సంస్థల కొమ్ము కాసి పేద ప్రజల విద్య, వైద్య రంగాలను విధ్వంసం చేశారన్నారు. గ్రామ పంచాయతీలను భ్రష్టు పట్టించి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. తిరిగి కోలుకోలేని విధంగా రాష్ట్రాన్ని దివాళా తీయించారన్నారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నింటికీ తానే ఎన్నికల ఖర్చు పెడతానని చెప్పడం ఆయన అవినీతి నిదర్శనమన్నారు. ఆయన అవినీతి దాహానికి కాళేశ్వరం కుప్పకూలిందన్నారు. విద్యుత్ ఒప్పందాలు, ప్రాజెక్టులు, గొర్ల కొనుగోలు వ్యవహారంలో రూ.700 కోట్లు ఇలా ప్రతీది అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచాయన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలో అనేకమంది శాసనసభ్యులు, మంత్రులు, వందలాది మంది ఉన్నతాధికారులు రాష్ట్ర వనరులను, ఖజానాను భూములను దోచుకు తిన్నారన్నారు. ఘటనలు రోజుకొకటి వెలుచూస్తున్నా.. ఆయనకు అధికారంపై మమకారం మాత్రం పోవడం లేదన్నారు. తాను ఏ తప్పు చేయలేదని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాలను వీధిలో అమ్మి లక్షల మంది నిరుద్యోగ యువత భవిష్యత్ ను బుగ్గిపాలు చేసిన కేసీఆర్ కు మాట్లాడే హక్కు ఉందా అని ప్రశ్నించారు ?

కేసీఆర్‌పై యువత, నిరుద్యోగులు, విద్యార్థులు కోపంగా ఉన్నారన్నారు. వారి ఆగ్రహానికే అసెంబ్లీ ఎన్నికల్లో బలయ్యారని గుర్తు చేశారు. ఇదే అపజయ పరంపర పార్లమెంట్ ఎన్నికల్లోనూ కొనసాగిందని, అది ఏ స్థాయికి చేరిందంటే డిపాజిట్లు కూడా దక్కలేదన్నారు. ప్రజలు కేసీఆర్ ను ఛీత్కరించుకుంటున్నారని, ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని దానికి అనుగుణంగా వ్యవహరిస్తే భవిష్యత్ ఉంటుందన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులు కూడా శాంతిస్తారని వెల్లడించారు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కల్వకుంట్ల కుటుంబానికి ఓటు అడిగే నైతికత కోల్పోయారన్నారు. విచారణకు దుమ్మకొట్టకుండా ప్రజాప్రతినిధిగా హాజరై నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని సూచించారు. అవినీతి నాయకులకు శిక్ష విధించకుంటే ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్, ఉమ్మడి వరంగల్ జిల్లా పాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, వాసు, నాయకులు డాక్టర్ కొట్టె భాస్కర్, డాక్టర్ వంగాల సుధాకర్ పాల్గొన్నారు.



## వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ పోరాటం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మాదిగలకు జనాభా ప్రాతిపదికన 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని లక్ష్యంతో ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ నాయకులు ముక్కెర్ల లాలయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు అన్నారు. ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయి నగర్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడే సంజీవ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ అంతిమ లక్ష్యం మాదిగలకు వారి జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, ఇతర అవకాశాలను భారత రాజ్యాంగం కేటాయించిన రిజర్వేషన్ల ప్రాధిపదికన అందించాలని సంకల్పంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేపడుతున్న పోరాటం న్యాయపరమైందన్నారు. 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో వికలాంగులు వృద్ధులు పొందుతున్న పెన్షన్లతో పాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ పోరాటం సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు సాగాలని, మాదిగల ఆత్మగౌరవాని, ఆత్మస్థైర్యాన్ని పరీక్షించరాదని హితవు పలికారు. గత ప్రభుత్వాలు మాదిగల ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కాయాని ఇదే కనుక పునరావృతమైతే మాదిగల తిరుగుబాటు కొత్తేమీ కాదని హెచ్చరించారు. ఏబిసిడి వర్గీకరణే అంతిమ లక్ష్యంగా సాగుతున్న ఉద్యమంలో మాదిగలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ దండోరా మేడ్చల్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు జి. మల్లికార్జున్ ఎం.శ్రీను, బీ ఆర్ ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబ శివా రెడ్డి, కేసీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు జలగం చంద్రయ్య, కార్యకర్తలు భారతి, లక్ష్మి, జహంగీర్, ఉప్పలయ్య, ఎం.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్ గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు పండగ కార్యక్రమం జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగ పుత్రుల గొల్లెనలతో ద్యావతి రాజులు పోతరాజుల విన్యాసాలతో, డప్పు చప్పులతో ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వెళ్లి పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పోచమ్మ తల్లికి మేక పిల్లలతో గ్రామస్తులు మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దమనుషులు, సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిల్ల సురేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, వీడీసీ చైర్మన్ వెల్లుల శ్రీనివాస్, క్యాషియర్ గుగ్గిల్ల శ్రీనివాస్, రాకేష్, రాజేందర్, సత్యనారాయణ, రాజం, మరియు అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.






# చేతకాకపోతే హోంమంత్రి పదవి వదిలిపెట్టు

## సీఎం రేవంత్ పై బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఫైర్

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** రాష్ట్రంలో మహిళలపై జరుగుతోన్న ఘోరాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించడం లేదని బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి ధ్వజమెత్తారు. హోంమంత్రి పదవిని కూడా తనవద్ద ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి మహిళలపై జరుగుతోన్న అకృత్యాలను అరికట్టడంలో ఘోరంగా విఫలమయ్యారని, తనకు చేతకాకపోతే హోంమంత్రి పదవిని మరొకరికి అప్పగించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో శిల్పారెడ్డి మాట్లాడారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని, అలాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా మహిళలను మోసం చేస్తుందని ఆమె దుయ్యబట్టారు. ఇదే విషయాన్ని మహిళలే స్వయంగా చెబుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతోన్న అత్యాచారాలకు అదుపులేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు ఎనిమిది నెలల కాలం పూర్తి అయ్యిందని, అయితే మహిళలపై 22 అత్యాచారం కేసులు, చిన్నపిల్లలకు సంబంధించి 1835 చైల్డ్ రేప్ కేసులు, 870 లైంగిక వేధింపులు, అలాగే 50 శాతం వరకట్నం చావుల కేసులు నమోదు అయ్యాయని ఆమె తెలిపారు. నాగర్ కర్నూల్ లో ఆదివాసీ మహిళపై అత్యాచారం జరిగితే మహిళా మంత్రి సీతక్క ఎందుకు పరామర్శించలేదని ఆమె ప్రశ్నించారు. మహిళలు అంటే రేవంత్ సర్కార్ చిన్నచూపు చూస్తుందని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్, గంజాయి సరఫరా అవుతుందని, గంజాయి మత్తులో మృగాలు మహిళలు, చిన్నపిల్లలపై అకృత్యాలకు పాల్పడుతున్న సర్కార్ పట్టించుకోవడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతోన్న ఘోరాలను పట్టించుకోని రేవంత్ సర్కార్ వైఖరిని నిరసిస్తూ, ఈనె 9వ తేదీన బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద ధర్నా చేపడతామని ఆమె ప్రకటించారు.

# ఘనంగా గంగాధర్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కు గుండెకాయ లాంటి నాయకుడు తిరుమల గంగాధర్ – కాంగ్రెస్ శ్రేణులు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ప్రధాన అనుచరులు, కోరుట్ల పట్టణ భావి రథసారథి, కోరుట్లగడ్డ ముద్దుబిడ్డ, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పుట్టినరోజు సందర్భంగా కోరుట్ల జువ్వాడి భవన్ లో జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,శాలువతో సత్కరించి వేడుకలు నిర్వహించడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం,ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత, ఆధ్వర్యంలో తిరుమల గంగాధర్ స్థానిక వార్డు అయినటువంటి 13 వ వార్డులో కాంగ్రెస్ శ్రేణులు, తిరుమల గంగాధర్ అభిమానులు కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ తిరుమల గంగాధర్ పట్టణంలో కాంగ్రెస్



నాయకులను, శ్రేణులను కలుపుకుని,పార్టీ జాతీయ అధిష్టానం,రాష్ట్ర అధిష్టానం ఇచ్చిన ఆదేశాలను మరియు స్థానిక జువ్వాడి బ్రదర్స్ ఆదేశానుసారం పార్టీ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే వారని, వార్డు ప్రజలను కంటికి రెప్పల కాపాడుకునే గొప్ప నాయకులు అని పేర్కొన్నారు. నాడు వందపడకల ఆసుపత్రి శంకుస్థాపన చేసి ఏళ్లు గడుస్తున్నా పనులు మొదలు పెట్టక పోవడంతో, పేద ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి రావాలనే ఉద్దేశ్యంతో, ప్రభుత్వం ఆసుపత్రి పనులు వెంటనే మొదలు పెట్టాలని ఆసుపత్రి ఆవరణలో వినూత్న రీతిలో అరగుండు కొట్టించుకుని చేసిన నిరసన కార్యక్రమం, జువ్వాడి సోదరులు చేసిన శిలాఫలకం పిండ ప్రదానం నిరసన కార్యక్రమాలు రాష్ట్ర స్థాయిలో చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. అని కాంగ్రెస్ శ్రేణులు అన్నారు.



**అన్నదానం..**

గంగాధర్ జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పట్టణ సహాయ కార్యదర్శి చిట్యాల రంజిత్ గుప్తా ఆధ్వర్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ద్వారా పేద ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలలో వన మహోత్సవం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండలంలోని ఆరోగ్య కేంద్రాలలో నేడు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్నట్లు మండల విస్తరణ గోవర్ధన్ తెలిపారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో 1973–75 ఇంటర్మీడియట్ బ్యాచ్ కు చెందిన అప్పటి పూర్వపు విద్యార్థులు ప్రస్తుతం వివిధ ఉద్యోగాలు చేసి రిటైర్డ్ అయిన వారు ఒకచోటకు చేరుకొని ఆత్మీయ కలయిక చేసుకున్నారు. 50 సంవత్సరాల క్రితం ఇంటర్మీడియట్ చదువుకున్న అప్పటి విద్యార్థులు, ప్రస్తుత సీనియర్ సిటిజన్స్ గా మారారు. అయినా వారు ఒకరికొకరు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సరదాగా గడిపారు. విద్యార్థి దశలో చేసిన చిలిపి పనులు గుర్తుకు తెచ్చుకుంటూ ఆనందం పొందారు .మృతి చెందిన పలువురికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిరెడ్డి నారాయణరెడ్డి, బర్ల సాయన్న, ఉయ్యాల నరసయ్య, శ్యాముల్ నాయక్, పుప్పాల ప్రభాకర్,వనతడుపుల మురళి, విశ్వనాథం, అశోక్, మేడి కిషన్, కృష్ణమూర్తి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో డ్రగ్స్ కలకలం

**తెలంగాణ ప్రభ , హైదరాబాద్ :** మణికొండలోని కేవ్ పబ్ లో టీజీ న్యాబ్ అధికారులు, రాయదుర్గం ఎస్ఓటీ పోలీసులు సోదాలు నిర్వహించి 55 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియా సమావేశంలో వెల్లడించారు. కేవ్ పబ్ లో పట్టుబడిన వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తే డీజే నిర్వాహకుడు అయూబ్ తో పాటు మరో 24 మంది డ్రగ్స్, గంజాయి తీసుకున్నట్టు తేలిందన్నారు. మత్తు పదార్థాలు తీసుకున్నవారిలో ఎక్కువ మంది విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు ఉన్నారని వివరించారు. "పబ్ లో ఎలక్ట్రానిక్ మ్యూజిక్ పార్టీ ఏర్పాటు చేసి డ్రగ్స్ సేకరించినట్లు గుర్తించాం. 25 మంది పైనా ఎన్డీపీఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశాం. బయట డ్రగ్స్ తీసుకొనే పబ్ లోకి వచ్చారని విచారణలో తేలింది. సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ మ్యూజిక్ పార్టీ ఏర్పాటు చేశామని ప్రచారం చేశారు. పక్కా సమాచారం రావడంతో తెలంగాణ నార్కోటిక్, సైబరాబాద్, ఎస్వోటీ, రాయదుర్గం పోలీసులు సోదాలు నిర్వహించారు. మాదక ద్రవ్యాలను ప్రోత్సహించినందుకు కేవ్ పబ్ ను సీజ్ చేశాం. ఈ కేసులో పబ్ మేనేజర్ శేఖర్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాం. ఐటీ సంస్థలు వారి సిబ్బందికి డ్రగ్స్ తీసుకోవద్దని అవగాహన కల్పించాలి. త్వరలో మిగిలిన పబ్ లలో కూడా సోదాలు చేస్తాం. గతంలో కూడా ఈ పబ్ లో ఇలాంటి తరహా పార్టీలు జరిగాయనే అనుమానాలు ఉన్నాయి. పబ్ యజమానులు నలుగురు పరారీలో ఉన్నారు. వారిని కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తే మరింత సమాచారం వస్తుంది" అని డీసీపీ వినీత్ తెలిపారు.

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

# హాస్పటల్‌కి వెళ్లను!

బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా గత నెలలో తన ప్రియుడు జహీర్ ఇక్బాల్ ను పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆమె గర్భవతి అంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ వార్తలపై ఓ ఇంటర్వ్యూలో ఆమె స్పందించారు. తాను గర్భవతి అనే ప్రచారంలో నిజం లేదని ఆమె స్పష్టం చేశారు. ఆసుపత్రికి వెళ్తే తాను ప్రెగ్నెంట్ అంటూ ప్రచారం చేస్తున్నారని... అందుకే తాము ఆసుపత్రికి వెళ్లాలనుకోవడం లేదని చెప్పారు. సోనాక్షి సిన్హా తండ్రి శత్రుఘ్న సిన్హా ఇటీవల జ్వరం కారణంగా ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. ఆ సందర్భంగా ఆయనను చూసేందుకు సోనాక్షి ఆసుపత్రికి వెళ్లారు. దీంతో, ఆమె గర్భవతి అంటూ ప్రచారాలు మొదలయ్యాయి. సోనాక్షి, ఇక్బాల్ ఇద్దరూ 'డబుల్ ఎక్స్‌ఎల్' సినిమాలో కలిసి నటించారు.

